www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

**నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కాకతీయ యు పి ఎస్ ఎస్ పాఠశాలను మూసివేయాలి.**




హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 24 | శుక్రవారం | 23 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

# దయచేసి అందరినీ కలవండి

- ధూం ధాం విఫలమైంది..
- కొందర్నే మీరు కలుస్తున్నారు.. అందర్నీ కలవండి
- ఇప్పటికైనా 1-2 రోజులు ప్లీనరీ నిర్వహించండి
- బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు కవిత 7 పేజీల లేఖాస్త్రం
- తొలి మూడు పేజీల్లో సానుకూల అంశాల ప్రస్తావన
- మిగతా నాలుగు పేజీల్లో ప్రతికూల అంశాల వెల్లడి



తొలిఅడుగు, హైదరాబాద్ : వరంగల్‌లో నిర్వహించిన పార్టీ రజతోత్సవ సభలో బీజేపీని లక్ష్యంగా చేసుకుని ఇంకా గట్టిగా మాట్లాడాల్సి ఉందంటూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత స్వదస్తూరీతో లేఖ రాశారు. కేసీఆర్ అలా చేయకపోవడం వల్ల.. బీఆర్ఎస్ భవిష్యత్తులో బీజేపీతో పొత్తు పెట్టుకుంటుందనే ఊహాగానాలు మొదలయ్యాయని అందులో పేర్కొన్నారు. బీజేపీపై కేసీఆర్ ఇంకా బలంగా మాట్లాడాలని తనకు కూడా ఉందని తెలిపారు. మే 2వ తేదీన ఆమె రాసిన ఏడు పేజీల లేఖ.. గురువారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. "డాడీ.. సభ విజయవంతం అయినందుకు ముందుగా మీకు శుభాకాంక్షలు. ఈ సందర్భంగా నా దృష్టికి వచ్చిన కొన్ని సానుకూల, ప్రతికూల స్పందనలను మీతో పంచుకోవాలనుకుంటున్నాను." అంటూ తొలి మూడు పేజీల్లో సానుకూల అంశాలను ప్రస్తావించిన ఆమె.. తర్వాతి నాలుగు పేజీల్లో ప్రతికూల అంశాల గురించి సవివరంగా వెల్లడించారు. కాంగ్రెస్‌పై కిందిస్థాయిలో నమ్మకం పోయిందని ఆ లేఖలో పేర్కొన్న ఆమె.. ఆ పార్టీకి ప్రత్యామ్నాయం బీజేపీ అవుతుందేమో అనే భావనను పార్టీ కార్యకర్తలే వ్యక్తం చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేయకుండా బీజేపీకి సాయం చేశామనే సందేశాన్ని కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. "ఇలాంటి రాజకీయ పరిస్థితులను ఎదుర్కోవడానికి మీరు ఒక నిర్దిష్ట కార్యాచరణ ఇస్తారని అందరూ ఆశించారు.

కనీసం ఇప్పటికైనా ఒకటి, రెండు రోజులు పార్టీ ప్లీనరీ నిర్వహించండి. వీలైనంత ఎక్కువమంది అభిప్రాయాలు వినండి. ఈ విషయాన్ని కొంచెం సీరియస్‌గా తీసుకోండి." అని సూచించారు. రజతోత్సవ సభలో కేసీఆర్ ఉర్దూలో మాట్లాడకపోవడం, వక్ఫ్ బిల్లు గురించి ప్రస్తావించకపోవడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని విస్మరించడం, ఎస్సీ వర్గీకరణ విషయంపై మాట్లాడకపోవడం ప్రతికూల అంశాలుగా కవిత పేర్కొన్నారు. అంత కాదు.. అంతపెద్ద సభకు మళ్లీ పాత ఇన్‌చార్జులనే ఇవ్వడం తో వాళ్లు పాత పద్ధతిలో

2లో..



## సహనం కోల్పోయిన డొనాల్డ్ ట్రంప్

**నీకు తెలివి లేదు, గెటవుట్ అంటూ రిపోర్టర్‌పై చిందులు**

తొలిఅడుగు, డెస్క్ : అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి మీడియా ప్రతినిధిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైట్‌హౌస్‌లో బుధవారం జరిగిన ఓ సమావేశంలో ఖతార్ నుంచి అమెరికా వాయుసేనకు అందిన బోయింగ్ 747 విమానం గురించి ప్రశ్నించిన ఎన్బీసీ

2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో మళ్ళీ ఎన్‌కౌంటర్



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్ : ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. తాజాగా బీజాపూర్ జిల్లాలోని పీడియా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌం టర్‌లో

2లో..

## దసరాకు కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం




తొలిఅడుగు, హైదరాబాద్ : అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక హంగులతో దేశవ్యాప్తంగా తీర్చిదిద్దిన 103 అమృత్ స్టేషన్లను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ 103 రైల్వేస్టేషన్లలో హైదరాబాద్‌లోని బేగంపేట్‌తో పాటు కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లతో పాటు ఏపీలోని సూళ్లూరుపేట రైల్వేస్టేషన్ ఉన్నాయి. అమృత్ స్టేషన్ల ప్రారంభోత్సవం సందర్భంగా బేగంపేట స్టేషన్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడారు. అమృత్ భారత్ పథకం కింద రూ 26.55 కోట్ల

2లో..

## రాజీవ్ యువ వికాసం పథకానికి బ్యాంకర్లు సహకరించాలి



తొలిఅడుగు, హైదరాబాద్ : రాజీవ్ యువ వికాసం పథకానికి బ్యాంకర్లు సహకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో పాల్గొన్న భట్టి.. జూన్ 2వ తేదీన ఐదు లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకం మంజూరు పత్రాలు పంపిణీ చేయాలనే లక్ష్యాన్ని చేరుకోవడంలో బ్యాంకర్ల తోడ్పాటు అవసరమన్నారు. ఐదు లక్షల యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూ.6,250 కోట్లు సబ్సిడీతో ఈ పథకం అమలు

2లో..

## ఏదో ఘోరం జరిగిపోయినట్లు చెబుతున్నారు



తొలిఅడుగు, హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలు నిలకడగా వెలుగులోకి వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల వ్యవహారం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే కాళేశ్వరంపై అనవసర

2లో..

## పాకిస్థాన్ తీరుపై డబ్ల్యుహెచ్ఓలో ఘాటు వ్యాఖ్యలు

**- ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ బాధితులుగా నటించొద్దని పాక్‌కు హితవు**

తొలిఅడుగు, న్యూఢిల్లీ : ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) వేదికగా భారత దౌత్యవేత్త అనుపమ సింగ్, పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని ఒకవైపు పెంచి పోషిస్తూనే, మరోవైపు తామే బాధితులమంటూ మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని ఆమె పాకిస్థాన్‌కు గట్టిగా హితవు పలికారు. జెనీవాలోని డబ్ల్యూహెచ్‌వో ప్రధాన కార్యాలయంలో జరిగిన ఒక సమావేశంలో అనుపమ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆమె ప్రసంగానికి సంబంధించిన వీడియో సామాజిక

2లో..







## ప్రిన్సిపాల్ గదిలో బాలికపై సామూహిక అత్యాచారం

**కూల్ డ్రింక్‌లో మత్తుమందు ఇచ్చి 12 ఏళ్ల దళిత బాలికపై దారుణం**

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ఉత్తరప్రదేశ్‌లోని మురాదాబాద్‌లో సభ్యసమాజం తలదించుకునే దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ కార్యాలయంలోనే 12 ఏళ్ల దళిత బాలికపై ఐదుగురు తోటి విద్యార్థులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలికి శీతల పానీయంలో మత్తుమందు కలిపి ఇచ్చి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టారు. ఇంతటితో ఆగకుండా ఈ దారుణాన్ని వీడియో తీసి, ఆన్‌లైన్‌లో కూడా ప్రచారం చేశారు. ఈ దారుణ ఘటనపై బాధితురాలి తల్లి ఫిర్యాదు



2లో..

# పాకిస్థాన్ తీరుపై డబ్ల్యుహెచ్ఓలో ఘాటు వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమ వుతోంది. పాకిస్థాన్ భూభాగం నుంచే ఉగ్రవాదులు, వారిని నడిపించే సూత్రధారులు కార్యకలా పాలు సాగిస్తున్నారనేది అందరికీ తెలిసిన విషయమేనని అనుపమ సింగ్ అన్నారు. అటువంటి ఉగ్రవాద శక్తులకు తగిన రీతిలో బుద్ధి చెప్పేం దుకే భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ ద్వారా దాయాది దేశంలోని ఉగ్రవాద స్థావరాలను, వారి మౌలిక సదుపాయాలను నేలమట్టం చేశాం" అని ఆమె తెలిపారు. అయితే, ఈ చర్యల వల్ల పాకిస్థాన్ పౌరులకు ఎలాంటి హాని కలగలేదని, వారిని లక్ష్యంగా చేసుకోలేదని కూడా ఆమె తేల్చిచెప్పారు. ఉగ్రవాద స్థావరాలపై దాడి చేస్తే పాకిస్థాన్ జీర్ణించుకోలేకపోయిందని అన్నారు. సింధూ నదీజలాల ఒప్పందం విషయంలో కూడా పాకిస్థాన్ తప్పుడు కథనాలను ప్రచారం చేస్తోందని అనుపమ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి అసత్య ప్రచారాలను భారత్ సమర్థవంతంగా తిప్పికొడుతోందని ఆమె వివరించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే చర్యలు మానుకోకుండా, బాధితులమంటూ అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్ నాటకాలాడుతోందని ఆమె

# సహనం కోల్పోయిన డొనాల్డ్ ట్రంప్



ఆగ్రహంతో ఊగిపోయారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసాతో ట్రంప్ సమా వేశమయ్యారు. ఈ సందర్భ ంగా దక్షిణాఫ్రికా లో శ్వేతజా తీయులైన రైతులపై జరుగు తున్న హింసకు సంబంధిం చిన ఓ వీడియోను రమఫో సాకు ట్రంప్ చూపించారు. ఆ తర్వాత ఎన్బీసీ విలేకరి (పీటర్ అలెగ్జాండర్ అని భావిస్తున్నారు) ఖతార్ విమానం గురించి ప్రశ్నించడంతో ట్రంప్ ఒక్కసారిగా మండిపడ్డారు. "దేని గురించి మాట్లాడుతున్నావ్? నువ్వు ఇక్కడ నుంచి బయటకు పో" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఖతార్ విమానానికి దీనికి ఏం సంబంధం? వాళ్లు అమెరికా వాయుసేనకు ఓ విమానాన్ని ఇస్తున్నారు. అది గొప్ప విషయం. మనం అనేక ఇతర విషయాల గురించి మాట్లాడుతున్నాం. ఇప్పుడే చూసిన విషయం నుంచి దారి మళ్లిం చేందుకు ఎన్బీసీ ప్రయత్నిస్తోంది" అని ట్రంప్ మండిపడ్డారు. అంతటితో ఆగకుండా, ఆ రిపోర్టర్ తెలివితేటలను, ఎన్బీసీ యాజమాన్యాన్ని కూడా తీవ్రంగా విమర్శించారు. "నువ్వో పనికిమాలిన రిపోర్టర్వి. రిపోర్టర్గా ఉండటానికి నీకు అర్హత లేదు. నీకు అంత తెలివి లేదు" అని అన్నారు. "ఎన్బీసీలో నీ స్టూడియోకి తిరిగి వెళ్లు. ఎందుకంటే బ్రయాన్ రాబర్ట్స్, ఆ సంస్థను నడుపుతున్న వారిపై విచారణ జరపాలి. నీ నుంచి ఇంకేం ప్రశ్నలు వద్దు" అంటూ సమావేశాన్ని ముగించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మళ్ళీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి

చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఇరువర్గాల మధ్య ఇంకా కాల్పులు జరుగుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, నిన్న నారాయణ్‌పూర్ జిల్లా అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు హతమైన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు కూడా మృతి చెందాడు. అలాగే, బాపట్ల జిల్లాకు చెందినట్లుగా భావిస్తున్న మరో కీలక నేత సజ్జ నాగేశ్వరరావు కూడా ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించినట్లు ప్రాథమికంగా గుర్తించారు. అయితే, మృతదేహాలను గుర్తించి, పోస్టుమార్టం నిర్వహించిన తర్వాతే ఈ విషయంపై అధికారిక స్పష్టత రానుంది. ఈ ఘటనలో గాయపడిన రమేష్ అనే జవాను ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడంతో, మొత్తం ఇద్దరు జవాన్లు మరణం పొందినట్లయింది.

# ఏదో ఘోరం జరిగిపోయినట్లు చెబుతున్నారు

మొదటిపేజీ తరువాయి

రాద్ధాంతం చేస్తోందని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఒక బ్యారేజీలో రెండు చోట్ల పగుళ్లు కనిపిస్తే, ఏదో పెను ప్రమాదం జరిగిపోయినట్లుగా చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. ఘోష్ కమిటీ విచారణ పూర్తయిందని ప్రకటించిన ప్రభుత్వం, ఇప్పుడు కొత్తగా నోటీసులు జారీ చేయడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం ప్రజల దృష్టిని మళ్లించే వ్యూహంలో భాగమేనని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారశైలి ఒక అపరిచితుడిలా ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి అప్పు పుట్టడం లేదని ఒకవైపు 'రెమో'లా చెబుతారు... మరోవైపు రూ. లక్షా 60 వేల కోట్ల రూపాయల అప్పు చేశామని 'రామం'లా చెబుతారు అని ఎద్దేవా చేశారు. ఇదివరకే ఇచ్చిన హామీలకే దిక్కులేని పరిస్థితుల్లో, ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ ప్రకటించాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన నిలదీశారు. గత నెల రోజులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు ప్రపంచ సుందరీమణులు, మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం వంటి అంశాల చుట్టే తిరుగుతున్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తాము నిర్మించిన కట్టడాల ముందే ఈ ప్రపంచ సుందరీమణులు ఫొటోలు దిగుతున్నారని ఆయన అన్నారు.

# ప్రిన్సిపాల్ గదిలో బాలికపై సామూహిక అత్యాచారం

మొదటిపేజీ తరువాయి

తల్లి ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఐదుగురు నిందితులను మంగళవారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, మే 8వ తేదీన ఈ దారుణం చోటుచేసుకుంది. నిందితులైన ఐదుగురు బాలురు కూడా దళితులే కావడం, 12 నుంచి 15 ఏళ్ల మధ్య వయసు వారే కావడం గమనార్హం. వీరంతా బాధితురాలికి పొరుగింటి వారని, సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒకే పాఠశాలలో చదువుతున్నారని అధికారులు తెలిపారు. బాధితురాలు మాత్రం వేరే పాఠశాలలో చదువుతోంది. ఘటన జరిగిన వెంటనే ఆ బాలిక భయంతో ఈ విషయాన్ని ఎవరికీ చెప్పలేదు. కొద్దిరోజులుగా తన కుమార్తె తీవ్రమైన దిగులుతో ఉండటం గమనించిన తల్లి, ఏం జరిగిందని పలుమార్లు ఆరా తీసింది. అయినా బాలిక నోరు మెదపలేదు. అయితే, సోమవారం రాత్రి ఓ పొరుగింటి వ్యక్తి ఆ దారుణమైన వీడియోను చూపించడంతో అసలు విషయం తల్లికి తెలిసింది. వీడియో చూపి నిలదీయడంతో, బాలిక జరిగిన ఘోరాన్ని ఏడుస్తూ వివరించింది. మే 8వ తేదీ సాయంత్రం 4 గంటల సమయంలో ఇంటి బయట ఆడుకుంటున్న తనను, ఆ ఐదుగురు బాలురు ఏదో కొనిస్తామని చెప్పి దగ్గర్లోని జూనియర్ హైస్కూల్‌కు తీసుకెళ్లారని తెలిపింది. నిందితుల్లో ఒక బాలుడి తండ్రి ఆ పాఠశాలలో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. తండ్రి ఇంట్లో ఉంచిన పాఠశాల తాళాలను ఆ బాలుడు తీసుకువచ్చాడు. పాఠశాలలోకి ప్రవేశించాక, ప్రధాన ద్వారానికి తాళం వేసి, బాలికను ప్రిన్సిపాల్ కార్యాలయంలోకి తీసుకెళ్లారు. అక్కడ శీతల పానీయంలో మత్తుమందు కలిపి బలవంతంగా తాగించారు. బాలిక స్పృహ కోల్పోయాక, ఆమెపై అత్యాచారానికి పాల్పడి, ఆ దారుణాన్ని మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించారు. ఈ విషయం ఎవరికైనా చెబితే వీడియోను ఆన్‌లైన్‌లో పెడతామని, తల్లిదండ్రులను చంపేస్తామని బెదిరించారు. అయితే, ఆ వీడియో సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. తన ఫోన్‌లో ఈ క్లిప్ చూసిన పొరుగింటి వ్యక్తి ద్వారానే బాలిక తల్లికి ఈ విషయం తెలిసింది. ఈ ఘటనపై ఎస్ఎస్పీ సత్పాల్ అంటిల్ మాట్లాడుతూ, "కేసు నమోదు చేసి ఐదుగురు నిందితులను అరెస్టు చేశాం. వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించగా, 12 నుంచి 15 ఏళ్ల మధ్య వయసున్న మైనర్లుగా నిర్ధారణ అయింది. వీరంతా నగరంలోని ఓ పాఠశాలలో 7 నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు. వారిని బుధవారం జువైనల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరుస్తాం. బాధితురాలు ఈ దారుణమైన ఘటన నుంచి కోలుకోవడానికి కౌన్సెలింగ్ అందిస్తున్నాం. ఈ కేసులో త్వరలోనే ఛార్జిషీట్ దాఖలు చేస్తాం" అని తెలిపారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి బ్యాంకర్లు సహకరించాలి

మొదటిపేజీ తరువాయి

చేస్తున్నట్టు తెలిపారు. ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు రుణాలు అందించే లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం రుణాల మంజూరు లేఖలు పంపిణీ చేయనున్నామని.. పథకం అమలును సమన్వయం చేయడానికి రాష్ట్ర స్థాయి నోడల్ అధికారిని నియమించాలని ఆయన బ్యాంకులను కోరారు. తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఇందులో ఉద్యానవన పంటలకు పెద్దపీట వేస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతుల రుణ భారాన్ని తగ్గించేందుకు రూ.21 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీకి సంబంధించిన నిధులను ఇప్పటికే బ్యాంకుల్లో జమ చేశామని.. రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నామని తెలిపారు. అలాగే రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వం కడుతుందని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్షల కోట్లు వడ్డీ రహిత రుణాలుగా ఇస్తూ మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు ఫీజు



రీయంబర్స్మెంట్, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు చేస్తున్నామని, పరిశ్రమల కోసం ట్రైనింగ్ అందిస్తున్నామని తెలిపారు.

# దసరాకు కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

వ్యయంతో బేగంపేట స్టేషన్‌ను కేంద్రం అభివృద్ధి చేసిందన్నారు. రూ.25.41 కోట్లతో ఓరుగల్లు రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులు కేంద్రప్రభుత్వం చేపట్టిందని కిషన్ రెడ్డి అన్నారు. అటు రూ. 25.85 కోట్లతో కరీంనగర్ స్టేషన్ అభివృద్ధి చేసింది కేంద్రప్రభుత్వం. ఇక తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రైల్వే స్టేషన్‌ను రూ. 15 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా తీర్చిదిద్దింది కేంద్రం.

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేసిన బేగంపేట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా మహిళా ఉద్యోగులే నిర్వహించడం గర్వకారణమన్నారు కిషన్ రెడ్డి. భారతదేశ నారీ శక్తికి ఇది నిదర్శనమని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. దేశంలో 1,300 కంటే ఎక్కువ రైల్వే స్టేషన్లను కేంద్రం ఏకకాలంలో పునరాభివృద్ధి చేస్తోందన్నారు కిషన్ రెడ్డి. తెలంగాణలో కూడా 40 రైల్వే స్టేషన్ల తీర్చిదిద్దుతున్నామన్నారు. 2026 నాటికి, ఈ స్టేషన్లు స్థానిక సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించేలా అభివృద్ధి చేయబడతాయన్నారు. ఈ 40 స్టేషన్లతో పాటు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ. 720 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. నాంపల్లి (హైదరాబాద్) రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ. 350 కోట్లు కేటాయించింది. వచ్చే ఏడాది ఈ రెండు స్టేషన్‌లను తిరిగి ప్రారంభించనున్నారు. ఈ సంవత్సరం రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ. 5,337 కోట్లు కేంద్రం కేటాయించింది. అలాగే కొమురవెల్లి రైల్వే స్టేషన్




నిర్మాణాన్ని ప్రధానమంత్రి మంజూరు చేశారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ భూమి పూజ చేశారు. ఈ స్టేషన్‌ను ఈ సంవత్సరం దసరా సందర్భంగా కొమురవెల్లి మల్లన్న భక్తులకు అంకితం చేస్తామన్నారు కిషన్ రెడ్డి. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఫేస్-2 ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అయింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి మద్దతు లేకపోయినా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఫేస్-2 నిర్మాణ పనులు దాదాపు రూ.1,000 కోట్ల వ్యయంతో ప్రారంభమయ్యాయి. యాదగిరిగుట్టకు ఆమోదం పొందింది. త్వరలో రూ. 400 కోట్లతో పనులు ప్రారంభమవుతాయన్నారు కిషన్ రెడ్డి. 121 మానవరహిత లెవల్ క్రాసింగ్‌లను తొలగించాం. 203 కొత్త రోడ్ అండర్ బ్రిడ్జిలు, 43, 45 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను కేంద్రం నిర్మించింది. అభివృద్ధిని తక్కువ చేసి ట్విట్టర్‌లో విమర్శించే మాజీ మంత్రి వాస్తవాలను అర్థం చేసుకోవాలని హితవు పలికారు కిషన్ రెడ్డి. 174 స్టేషన్లలో హై-స్పీడ్ వై-ఫై సౌకర్యం, 88 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా రూ. 580 కోట్లతో కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో, తెలంగాణలో రైల్వే అభివృద్ధి విప్లవాత్మక రీతిలో జరుగుతుంది.

రాష్ట్రంలోని అనేక రైల్వే ప్రాజెక్టులు ప్రస్తుతం భూసేకరణ సమస్యలను ఎదుర్కొంటున్నాయి, ఇది పురోగతిని నెమ్మదిస్తోంది. చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు అప్రోచ్ రోడ్డు, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ విస్తరణ కోసం భూసేకరణ పెండింగ్‌లో ఉంది. ఈ అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే, రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరించాలి. భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కోరుకుంటున్నట్టు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల పెట్టుబడులతో తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేస్తోందని.. దీనికి ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు కిషన్ రెడ్డి.

# దయచేసి అందరినీ కలవండి

తెలంగాణ ఉద్యమకారులకు సదుపాయాలను కల్పించలేదనే ఫీడ్‌బ్యాక్ (సమాచారం) తనకు వచ్చిందని తెలిపారు. మళ్లీ పాత ఇన్‌చార్జులకే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బీ-ఫారమ్ ఇస్తుందని ఇన్‌చార్జులు చెప్పుకుంటున్నట్టు తనకు తెలిసిందని పేర్కొన్నారు. "స్థానిక సంస్థల్లో సర్పంచ్‌లుగా పోటీచేయాలనుకునే వాళ్లు రిలాక్స్‌డ్‌గా ఉన్నారు. కానీ ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీగా పోటీచేయాలనుకునేవాళ్లు మాత్రం బీ ఫారాలను ఇన్‌చార్జుల నుంచి కాకుండా నేరుగా రాష్ట్ర పార్టీ నుంచే ఇవ్వాలని కోరుతున్నారు" అని తెలిపారు. అలాగే.. సభలో కేసీఆర్ వేదికపైకి వచ్చేలోపు.. 2001 నుంచి ఆయనతోటే ఉన్న నాయకులకు మాట్లాడే అవకాశం ఇస్తే బాగుండేదని చాలా మంది అన్నట్టు లేఖలో రాశారు. కార్యకర్తలను ఆకట్టు కోవ డంలో "ధూం..ధాం" విఫల మైందన్నారు. "జడ్పీ టీసీ, జడ్పీ ఛైర్మన్, ఎమ్మెల్యే స్థాయి వాళ్లు కూడా మిమ్మల్ని కలవడానికి అవ కాశం దొరకడంలేదని బాధప డుతున్నారు. కొం తమందే కలవగలుగుతున్నారు. ఎంపికచేసిన వాళ్లే కలిసే పరిస్థితి ఉందని భావిస్తున్నారు. దయచేసి అందరినీ కలవండి" అని కేసీఆర్‌కు కవిత సూచించారు.



# సమాజ సేవ చేసేందుకు దాతలు ముందుకు రావాలి: చైర్మన్ ఆరెకపూడి గాంధీ



తొలిఅడుగు / శేరిలింగంపల్లి : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీలో ఉన్న సఫైర్ హైట్ అపార్ట్మెంట్స్ కు చెందిన డాక్టర్ గంగవరపు శ్రీనివాసరావు, మహి మనవడు రిషన్ జన్మదినం సందర్భంగా హుడా ఆక్సిజన్ పార్క్ లో ఆట విడుపు (ప్లే ఐటమ్స్ ) పరికరాలను ఉచితంగా బహుకరించిన సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రిషన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, జన్మదినం వేడుకలు చేసుకోవడానికి ఒక కొత్త నిర్వచనం ఇచ్చారు అని, ప్రజలకు ఉపయోగపడే విధంగా రిషన్ జన్మదినం సందర్భంగా హుడా ఆక్సిజన్ పార్క్ లో ఆట విడుపు (ప్లే ఐటమ్స్ ) పరికరాలను ఉచితంగా ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రిప్రగడ సత్యనారాయణ రావు, విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మణ్, రాజేందర్, వేణు గోపాల్, చారి, శ్రవణ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ లో బ్లూ ఓసియన్ ఆఫీస్ ప్రారంభం

– ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



తొలిఅడుగు / కొండాపూర్ : కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ లో బ్లూ ఓసియన్ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. కాగా ప్రారంబోత్సవానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్యఅతిథిగా షేక్ చాంద్ పాషా హాజరయ్యారు. బ్లూ ఓసియన్ సీఈఓ మహమ్మద్ మొయినుద్దీన్ ఈ సందర్భంగా షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ ... బ్లూ ఓసియన్ వారు కొత్తగా పాస్ పోర్ట్/ వీసా, ఆన్లైన్లో ఫ్లైట్ టికెట్స్, ట్రైన్ టికెట్స్, బస్ టికెట్స్ తదితర సేవలు అందించడానికి వారు కాలనీలో ఆఫీస్ ప్రారంభించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఎవేవో ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా వీరి దగ్గరికి వెళ్లి వీసా కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ఇతర సేవలు ఉపయోగించుకోవచ్చని అన్నారు. కార్యాలయానికి వచ్చే వారికి బాద్యతాయుతమైన సేవలు అందించాలని చాంద్ పాషా సూచించారు. ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా రెట్టింపు నమ్మకాన్ని సంపాదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి యాదవ్, త్రిలోక్ రామ్, శ్రీనివాస్ చౌదరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి పురస్కరించుకొని కామూరి ఆధ్వర్యంలో అన్నదానం

తొలిఅడుగు, ప్రకాశం జిల్లా, మే 22 : ప్రకాశం జిల్లా గిద్దలూరు వైసిపి నాయకులు, మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అర్ధవీడు మండలం లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి 9వ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా దాత కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానాన్ని చేశారు. మరో ఆలయం రాచర్ల మండలం చిన్నగానిపల్లి గ్రామంలలోని రామాలయంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని భక్తుల కొరకు దాత రమణారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానాన్ని చేశారు. అన్నదానానికి సహకరించిన దాత కామూరి రమణారెడ్డికి ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.




# షాద్ నగర్ నూతన ఏసీపి బాధ్యతలు చేపట్టిన లక్ష్మి నారాయణను.

– మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు..
– ఏసీపి రంగ స్వామికి వీడ్కోలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





తొలి అడుగు, షాద్ నగర్, మే 22 : షాద్ నగర్ నూతన ఏసీపీ గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మి నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.. నియోజకవర్గ ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరారు. అలాగే రెండు సంవత్సరాలు సేవలు అందించిన ఏసీపీ రంగస్వామికి వీడ్కోలు పలికిన కాంగ్రెస్ నాయకులు.. ఈ కార్యక్రమంలో %ూాజూ% చైర్మెన్ దామోదర్ రెడ్డి,కాంగ్రెస్ యువ నాయకుడు కేకే కృష్ణ, తూంపల్లి రాంచెంద్రయ్య, కొందుర్గ్ ఎస్సి సెల్ అధ్యక్షులు బొరిగే నరేందర్, అద్వకేట్ బసప్ప తదితరులు పాల్గొన్నారు...

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కాకతీయ యు పి ఎస్ ఎస్ పాఠశాలను మూసివేయాలి.

తొలిఅడుగు, హుజురాబాద్, మే 22 : విద్యార్థి సంఘ నాయకులు గట్టు సాయిరాం జమ్మికుంట పట్టణం లో కాకతీయ యూపీ పాఠశాలకు పర్మిషన్ లేకుండా నడుస్తున్న కాకతీయ యూపీఎస్ఎస్ పాఠశాలను వెంటనే మూసివేయాలని విద్యా సంఘ నాయకులు గట్టు సాయిరాం అన్నారు. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ ఇప్పటి వరకు స్పందించని విద్యాశాఖ అధికారులు ఇప్పటి వరకు ఆ యొక్క పాఠశాలకు కనీసం స్కూల్ బోర్డులు లేవు అంతే కాకుండా పాఠశాల తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నియమ నిబంధనకు విరుధంగా ఉన్న కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం జమ్మికుంట ప్రజానీకానికి చర్చనీయా అంశంగా మారింది అని అలాగే ఒక పాఠశాల పేరు పెట్టి దానిపైన మరో పాఠశాల నడిపించడం ఎలా సాధ్యమవుతుందో తెలియడం లేదు దీనికి సహకరిస్తున్నటువంటి డీఈఓ ని వెంటనే విధుల నుంచి తొలగించి ఆ యొక్క పాఠశాలను సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.







# తెలంగాణ విద్యార్థులకు అన్యాయం




ఖైరతాబాద్,తొలి అడుగు, : సైనిక్ స్కూల్లో ప్రవేశాల కోసం పరీక్షలు రాసిన తెలంగాణ విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోందని క్రాంతి కీన్ ఫౌండేషన్ సహాయ కార్యదర్శి కల్యాణి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో జరిగే సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలను అన్ని రాష్ట్రాల నుంచి విద్యార్థులు రాస్తారన్నారు. ఈ ఏడాది కూడా తెలంగాణకు చెందిన విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్లోని కోరుకొండ, కలికిరి సైనిక్ స్కూల్ ద్వారా పరీక్షలు రాశారన్నారు.

ఏప్రిల్లో హైదరాబాద్, కరీంనగర్ తదితర జిల్లాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ప్రవేశ పరీక్షలు జరిగాయన్నారు. అదేనెల చివరాఖరులో కోరుకొండ సైనిక్ స్కూల్ వెబ్సైట్లో యాజమాన్యం వేసిన పోస్టులు విద్యార్థులకు తీరని బాధను కలిగించిందన్నారు. అందులో తెలంగాణకు చెందిన పిల్లలను స్థానికులుగా గుర్తించమని, స్థానికేతరుల కేటగిరిలోకి వస్తారని పేర్కొన్నారన్నారు. దీంతో పరీక్షలు రాసిన తెలంగాణకు చెందిన దాదాపు 20వేల మంది విద్యార్థుల భవిత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఇక్కడ ఒక ప్రత్యేక సైనిక్ స్కూల్ లేని కారణంగా ఈ సంవత్సరం రాసిన విద్యార్థులకు లోకల్ కోటాలో అవకాశం కల్పిస్తే వారి భవిత నిలబడుతుందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలి..

ఇప్పటికే కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి, తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ను కలిసి ఈ విషయమై వినతి పత్రాలు సమర్పించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా చొరవ తీసుకొని ఇక్కడ సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బాధిత విద్యార్థి తండ్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నా బిడ్డను సైనిక్ స్కూల్లో చేర్పించాలన్న ఉద్దేశ్యంతో కోచింగ్ కూడా ఇప్పించానని, స్థానికేతరులుగా ప్రకటించడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.

ఫౌండేషన్ లీగల్ సెల్ ప్రతినిధి జాకబ్ మాట్లాడుతూ.. ఎంట్రన్స్ పరీక్షలు అయిన తర్వాత స్థానిక అంశంలో నోటిఫికేషన్ విడుదల చేశారని, తద్వారా 20వేల మంది విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న పిల్లలతో పోటీ ఉండటం వల్ల తెలంగాణ వారికి 98శాతం మార్కులు వచ్చినా ఫలితం ఉండదన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఈ ప్రాంతంలోని విద్యార్థులు ఆ పాఠశాలలపైనే ఆధారపడి ఉన్నారన్నారు. ఈ ఏడాది పరీక్షలు రాసిన విద్యార్థులకు లోకల్ కేటగిరిలోనే ప్రవేశాలు ఇవ్వాలన్నారు. ఇక్కడి విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కనీసం మూడు సైనిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే అర్హులైన పేదలకు ఇండ్లు



తొలి అడుగు, షాద్ నగర్, మే 22 :నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, పేదలకు న్యాయం జరుగుతుందని, అర్హులైన పేదలందరికీ ఇండ్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, సుస్థిర పాలన అందించే దిశగా మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగుతుందని, సుస్థిర పాలన కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివశంకర్ గౌడ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడలో గజ్వేల్ హనుమాన్ స్వాములు మాల విరమణ



తొలిఅడుగు, గజ్వేల్, మే 22 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన హనుమాన్ మాల ధారణ స్వాములు గురువారం విజయవాడ కనకదుర్గ ఆలయాన్ని దర్శించుకుని అనంతరం, శ్రీ దుర్గాప్రసాద్ స్వామి పీఠాధిపతి ఆధ్వర్యంలో హనుమాన్ మాలవిరమణ చేశారు, ఈ సందర్భంగా హనుమాన్ స్వాములు మాట్లాడుతూ అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు, హనుమాన్ మాల ధారణ వల్ల మానసిక ప్రశాంతతతో పాటు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఉంటాయని, శ్రీ దుర్గా ప్రసాద్ స్వామి పీఠాధిపతి సూచనల మేరకు హనుమాన్ మాల ధారణ చేయడం జరిగిందని, గజ్వేల్ నుండి ఎంతోమంది హనుమాన్ స్వాములు విజయవాడ వచ్చి మాలవిరమణ చేస్తున్నారని,హనుమాన్ మాల విరమణ కోసం కొండగట్టు హనుమాన్ దేవాలయం లో అన్ని ఏర్పాట్లు బాగున్నాయని అన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- బూర్గుల గ్రామ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



తొలి అడుగు, షాద్ నగర్, మే 22 : స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం, స్నేహం అనే పదం లో ఎంతో ప్రేమ, ఆప్యాయత, కలగలుస్తే దానికి నిదర్శనం స్నేహం. ఏ విషయాలు అయినా మనసు విప్పి మాట్లాడేది ఒక్క స్నేహితులతో నే, మంచి చేడు ఏదైనా సరే పంచుకునేది ఒక్క స్నేహితులతోనే అలాంటి స్నేహితులు 12 సంవత్సరాల తరువాత కలిస్తే అది ఒక పండుగే.. ఈ సందర్భంగా ఫరూఖ్ నగర్ మండలం పరిధిలో బూర్గుల గ్రామంలో రిసార్ట్స్ లో బూర్గుల ప్రభుత్వ పాఠశాల 2012-2013 %ూాజ% బ్యాచ్ విద్యార్థులు 12 సంవత్సరాల తరువాత మళ్ళీ కలుసుకుని ఆనాటి స్మృతుల్ని నెమరువేసుకున్నారు. అందరు విద్యార్థులు కలసి ఒక్కొక్కరూ పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్మృతులను నెమరేసుకొని ఆటపాటలతో అలరించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం లో కళ్యాణి, సురేఖ, మమత, స్రవంతి, స్వాతి, మమత, శిరీష, మమత, దినేష్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు..

## పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, గజ్వేల్ పోలీసుల దాడి



తొలిఅడుగు, గజ్వేల్, మే 22 : 21న రాత్రి 9 గంటల సమయంలో గజ్వేల్ పట్టణంలో లక్ష్మీ ప్రసన్న కాలనీ గంగిశెట్టి సంతోష్ ఇంటిలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్ధిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు సంయుక్తంగా వెళ్లి రైడ్ చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 29,,800/- వేల రూపాయలు, 04 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

పేకాట ఆడిన వారి వివరాలు

దొంతి నర్సింలు తండ్రి జయరాములు నివాసం మాసాయిపేట, నక్కల వెంకట్ తండ్రి రాములు నివాసం వడ్డేపల్లి, నిరుడి నాగరాజు తండ్రి పోచయ్య నివాసం ఎల్కల్, ఎస్ కె ఫర్దుస్ తండ్రి షఫీ నివాసం అహ్మద్ నగర్. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, గజ్వేల్ పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.


## భక్తి శ్రద్ధల తో హనుమాన్ జయంతి వేడుకలు..



తొలిఅడుగు, జనగామ, మే22 : జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. హనుమంతుడికి పూలు, పండ్ల తో పాటు తమలపాకులపై జైశ్రీరామ్ జై జై శ్రీ సీతారామరాజు అని రాసినా మాల స్వామివారికి భక్తులు వేయడం జరిగింది. జై హనుమాన్ జై శ్రీరామ అని స్వామి వారి నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం. హనుమాన్ పూజా కార్యక్రమం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు భక్తులకు ఇవ్వడం జరిగింది. అయ్యగారు గంగు సాంబమూర్తి భక్తులు ధర్మపురి శ్రీనివాస్, కాచం నర్సింగరావు,చుంచు శ్రీకాంత్, శ్రీ ఆదిత్య విగ్నేష్ పటేల్, చారి, రామిని అనురాధ శ్రీవల్లి భక్తులు పాల్గొన్నారు.

## చీపుర్లు కాదు... బిఆర్ఎస్ నేతలను చెప్పులతో కొట్టే రోజులు త్వరలోనే...!

- వరి వేస్తే “ఉరి” అన్న బిఆర్ఎస్ నేతలకు సిగ్గుండాలి
- గ్రామాల్లో తిరగడం కాదు, దమ్ముంటే కేసీఆర్ ఫాంహౌజ్ వీడేలా చేయండి
- ఏకకాలంలో రూ 2 లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ కే దక్కింది
- కాళేశ్వరం అవినీతితో కెసిఆర్ జైలుకెళ్లడం ఖాయం
- అందుకే... అన్నదాతలను రెచ్చగొడుతున్న పనికిమాలిన నేతలు
- కేవలం మూడు రోజుల్లోనే... రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



తొలిఅడుగు, గజ్వేల్, మే 22 : జిల్లా యంత్రాంగం ప్రత్యేక కృషితో ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతూ మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తుండగా, పనికి మాలిన బిఆర్ఎస్ నేతలు రైతులను రెచ్చగొడుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు పంపిస్తుండగా, జీర్ణించుకోలేని కొందరు నేతలు గతాన్ని మరిచి దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు విమర్శించారు. ముఖ్యంగా గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నేతలను చీపుర్లు, చెప్పులతో కొట్టడం ఖాయమని అన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ప్రజాధనాన్ని గత 18 నెలలుగా వేతనం, ఇతర అలవెన్సులు పొందుతూ గజ్వేల్ ప్రజలను పట్టించుకోవడంలేదని ఎద్దేవా చేశారు. అయితే ప్రతిపక్ష నేత హోదా కలిగిన ఆయనను బయటకు తేలేని ఈ దద్దమ్మ నేతలకు కాంగ్రెస్ సర్కార్, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదని నిలదీశారు. వరి వేస్తే ఉరే అన్న బిఆర్ఎస్ నేతలు, ఇప్పటి ఎమ్మెల్సీ, అప్పటి కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని ముందు నిలదీసి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు రావాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రైతులు సంతోషంగా ఉండడాన్ని జీర్ణించుకోలేని గజ్వేల్ బిఆర్ఎస్ నేతలు తమ ఉనికి కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుండగా, కాళేశ్వరం అవినీతితో కేసీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమని తెలిపారు. గత పదేండ్ల కాలంలో కేసీఆర్ కేవలం రూ లక్ష రుణమాఫీ చేయకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ రెండు లక్షలు పంట రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించి రూ లక్షల కోట్లు దోచుకున్న కెసిఆర్ కుటుంబానికి గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అండగా నిలుస్తుండడాన్ని ప్రజలు గుర్తించాలని చెప్పారు. గజ్వేల్ లోని అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వలేని ఈ పనికిమాలిన నేతలు ఏ ముఖం పెట్టుకొని తిరుగుతున్నారని ప్రశ్నించారు. అయితే గజ్వేల్ అభివృద్ధి, ముంపు బాధితులు, నిర్వాసితుల పేరిట జరిగిన వందల కోట్ల అవినీతిపై త్వరలోనే ఫిర్యాదు చేసి దర్యాప్తు జరిపిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో కమిషన్ల కోసం గ్రూపులు కట్టిన ఈ నేతలు గ్రామాల్లో తిరుగుతుండడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి కర్ణకార్ రెడ్డి యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజక వర్గ అధ్యక్షుడు అజహర్ గడేపల్లి శ్రీను జంగం రమేష్ గౌడ్ అజ్గర్ లక్ష్మణ్ చెప్పాల శేఖర్ సురేష్ కొండల్ రెడ్డి బాబూ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

దేశద్రోహుల భరతం పట్టాలి

జ్యోతి మల్హోత్రా పేరు ఇప్పుడు భారతదేశం అంతటా ప్రతిధ్వనిస్తుంది. ఆకర్షణీయ రూపురేఖలతో, చక్కటి ఉచ్చారణతో, మంచి వాగ్ధాటితో ఎంతటివారినైనా ఇట్టే ఆకర్షించే శక్తిసామర్థ్యాలు గల జ్యోతి మల్హోత్రా, పర్యాటక ప్రాంతాలకు దూసుకెవెళ్లి, వార్తా విశేషాలను కవర్ చేస్తూ వాటిని వీడియోల ద్వారా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేస్తూ వీక్షకుల మన్ననలు పొందిన ట్రావెల్ యూట్యూబర్‌గా పేరు పొందింది. ఆమె ఇప్పుడు అనేక ఆరోపణలతో చిక్కుల్లోపడింది. ఆమె పాకిస్తానీ నెంబరు 1 గూఢచారిణి అని కొందరు అంటున్నారు. ఈ విషయం తెలిసిందే తడవుగా అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్ సైనిక ఇంటలిజెన్స్ వర్గాల పరిశోధనా సంస్థలు అనేక విషయాలతోపాటు యూట్యూబర్ల కార్యకలాపాలపై కూడా విచారణ చేశాయి. ఈ సందర్భంగా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా దేశద్రోహ కుట్రల ఆనువాళ్ళ చరిత్ర బయటపడినట్లు తెలుస్తోంది. మనదేశంలో బతుకుతూ తన ట్రావెలర్ యూట్యూబర్ వృత్తిలో భాగంగా అనేక ఆకర్షణీయమైన, కీలకమైన ప్రదేశాలను పర్యటిస్తూ, ముఖ్యమైన కట్టడాల వీడియోలు తీసి పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో ముఖ్య అధికారులతో సంబంధాలు పెట్టుకొని, వారితో సంప్రదింపులు జరిపి మన దేశానికి చెందిన కీలక సమాచారం అందించిందని అందులోనూ సైనిక స్థావరాల సమాచారం కూడా ఉందట. ఇందుకు ప్రతిఫలంగా భారీ మొత్తంలో లంచం అందుకుంటూ వస్తుందట. ఇప్పుడు ఈ యూట్యూబర్‌ను భద్రతా బలగాలు తగిన ఆధారాలతో అరెస్టు చేసింది. ఆమెపై ఇంటరాగేషన్ ఇంకా జరుగుతున్నది.ఇంకా సంపూర్ణ సమాచారం వెల్లడి కావాల్సి ఉంది. ఆమెకు ట్రావెల్ విత్ జో అనే పేరుగల యూట్యూబ్ ఛానల్ ఉంది. ఆమె మొదట్లో హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో సంచరించింది. తాను హర్యానా, పంజాబీని అని పరిచయం చేసుకుంది. 33 ఏండ్ల ఈ యూట్యూబర్‌కు ఇప్పటికే 3 లక్షల 85 వేలకు పైగా ఖాతాదార్లు ఉన్నారు. ఆమె పర్యాటక వీడియోలకు ప్రజాదరణ దక్కింది. ఫలితంగా ఆమెలో తక్కువ సమయంలో అధిక ధనం, ఆస్తులు సంపాదించుకోవాలి అనే కోరిక పెరిగింది. దీనితో ఆమె తన వృత్తి ధర్మాన్ని వదిలిపెట్టి దేశంలో కీలక ప్రదేశాలు, కట్టడాలను వీడియోలు తీసి మన శత్రుదేశం పాకిస్తాన్ ఏజెంట్లుకు చేర వేసిందట. ఈ క్రమంలో పలు దేశాలను స్పెషల్ క్లాస్ విమానాల్లో పర్యటించింది. అమెరికా, చైనా, పాకిస్థాన్ వంటి పలు దేశాల్లోని విలాసవంతమైన హోటళ్లలో ఉంటూ అక్కడ ఉన్న సీక్రెట్ స్థలాలు పర్యటించింది. ఆమె అందం, చురుకుదనం అన్నింటిని చూసి పాక్ సమాచార అధికారులు ఆమెను తమ ఏజెంటుగా వాడుకున్నారని పోలీసులు తెలిపారు. ఆమె తెగువతనం చివరికి ఆమెను ఏజెంటుగా చేసిందని కేసు దర్యాప్తులో ఉన్న ఎస్పి శశాంక్ కుమార్ సావన్ తెలిపారు. ఆమెకు ఉన్నత స్థాయిలో కనెక్షన్లు లేవని, రహస్య సమాచారం తెలిపే సరైన వనరులుకాని, వ్యక్తుల పరిచయాలు కాని లేనని పాక్ రహస్య గూఢవార సంస్థల అధికారులకు కూడా తెలుసు. అయితే ఆమెకున్న చొరవతో ఈ దిశలో ఆమెను తమ కీలక పాత్రధారిగా చేసుకోవచ్చునని నిర్ధారించుకుని ఆమెను రంగంలోకి దింపినట్లు తెలిసింది. పాకిస్తానీ అధికారులను ఏ విధంగా కలిశారనేది కీలక విషయం అయింది.

ఆ దిశగా పరిశోధన సాగుతోంది. ఆపరేషన్ సిందూర్ తరువాత న్యూఢిల్లీలోని పాక్ హైకమిషనర్ కార్యాలయంలో ఆమె పాక్ అధికారి డానిష్ను కలిసింది. అంతకు ముందు ఆమె పలు సార్లు పాకిస్తాన్‌కు వెళ్లిరావడం, చివరికి పహల్గాం ఉగ్రదాడికి ముందు కూడా ఆమె అక్కడ ఓ అతిథి గృహంలో మకాం వేసి ఉండటం వంటి విషయాలను ఇప్పుడు మన ఇంటలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఆమెకు చెందిన పలు ఫోన్లు, యూట్యాబ్లు, ల్యాప్ ట్యాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్‌లలో మారు పేర్లతో పాకిస్తాన్ రాయబార కార్యాలయం సిబ్బంది పేర్లు ఉన్నాయట. గత ఏడాది మార్చిలో ఆమె పాకిస్తాన్‌కు వెళ్లి వచ్చింది. పైగా పర్యాటకం మునుగులో ఓ వీడియో వెలువరించింది. అప్పట్లో ఆమె పాకిస్తాన్ పర్యటనలో భాగంగా తీసిన వీడియోలో ఆమె పాకిస్తాన్‌ను అదే పనిగా కొనియాడిందని భద్రతా అధికారులు గుర్తించారు. పాకిస్తాన్‌లో పర్యటించినప్పుడు. ఆమె 2023లో పది రోజుల పాటు పార్టీలు, విందులు, వినోదాలతో విలాసవంతంగా గడిపిందిట. అక్కడ ఆమె బస పర్యటనల బాధ్యతను అక్కడి కీలక వ్యక్తి అలీ ఆహవాన్ చూశారని వెల్లడైంది. దేశంలోని పలు ప్రాంతాలు ఢిల్లీ, కోల్‌కతా, హైదరాబాద్‌లో కూడా ఆమె యూట్యూబర్‌గా పర్యటించినట్లు కొందరు ప్రముఖులతో పరిచ యాలు పెంచుకున్నట్లు వెల్లడైంది. దేశంలో ఇప్పటికీ దాదాపు డజన్ కు పైగా రహస్య ఏజెంట్లు వివిధ ప్రాంతాలలో పట్టుబడ్డారు. పాకిస్తాన్ కు కీలక సైనిక రహస్య సమాచారం చేరవేతల అభియోగాలతో ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో పట్టుబడ్డ వారిలో ట్రావెటర్ యూట్యూబర్ జ్యోతి, ఇతరులు అనేకులు ఇప్పటివరకూ అరెస్టు అయ్యారు. వారిపై ఇంటరాగేషన్ జరుగుతుంది. పాకిస్థాన్ ఇరుగు పొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ ప్రాంతాలకు చెందిన వారే ఈ పట్టుబడ్డవారిలో ఉన్నారని అధికారిక ప్రకటనలతో వెల్లడైంది. పహల్గాం ఉగ్రదాడి, తరువాత ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో ఈ పాకిస్తాన్ ఏజెంట్లను అరెస్టు చేశారు. పంజాబ్ నుంచి ఆరుగురు, హర్యానా నుంచి ఐదుగురు, యుపి నుంచి ఒక్కరు ఇప్పటి వరకు పట్టుబడ్డారు. అన్వేషణ కొనసాగుతున్నది. అనేక రహస్య సమాచారం వెల్లడి కావల్సి ఉంది.

## రైతుల కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టినట్టు లేదు



తొలిఅడుగు, గజ్వేల్, మే 22 : ఆరుగాలలు కష్టపడి పంట పండిస్తే అకాల వర్షాలకు కొట్టుకుపోతూ ఉంటే రైతు గుండె చెరువు అవుతుంది సమయానికి గోనె సంచులు లారీలు సరైన సందర్భంలో రైతులకు అందించక కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి కాపలా ఉండవలసిన పరిస్థితిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొని వచ్చింది కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ప్రతి విలేజ్లో వద్ద కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి కష్టం లేకుండా చూసినటువంటి నాయకుడు కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల కష్టం తెలిసినట్లు లేదు మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు మాత్రం లేవు రైతు దూక్కి దున్నినప్పటి నుండి వరి కోత అయినంక కూడా అమ్ముకోవడానికి ఇంత కష్టపడవలసిన దుస్థితి ఏర్పడడానికి కారణం ఈ కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించడం జరిగింది.

## ఉపాధ్యాయ వృత్యాంతర శిక్షణను సందర్శించిన ప్రిన్సిపల్, డిఆర్పీలు






తొలి అడుగుణ ధర్మారం, మే 22 : ధర్మారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అనంత రామ కృష్ణ, జిల్లా రిసోర్స్ పర్సన్ ప్రభాకర్ రెడ్డి లు సందర్శించారు. కార్యక్రమ నిర్వహణ తీరును, ఏర్పాట్లను పరిశీలించారు.రిసోర్సు పర్సన్లు ఉపాధ్యాయుల తో చర్చిస్తున్న అంశాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.మధ్యాహ్నం సెషన్ లో అనంత రామకృష్ణ ఉపాధ్యాయులకు ప్రేరణా కలిగించే పలు విషయాలను తెలియజేస్తూ ఉత్సహాన్ని కలిగించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో రిసోర్సు పర్సన్లు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్, రిసోర్స్ పర్సన్లు జాడి శ్రీనివాస్, గుర్రాల గంగారెడ్డి, గంకిడి వెంకటరమణ రెడ్డి, హైమావతి, సిరిపురం సునిల్, ఈగం సంతోష్,సతీష్, జలపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ ఆద్వర్యంలో వైద్య శిబిరం




తొలిఅడుగు, జనగామ, మే 22 : జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో 14 వార్డు , అంబేద్కర్ నగర్ ప్రాంతంలో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ సహకారంతో ఇటీవల నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో శరీర తనిఖీలు, ప్రాథమిక చికిత్సలు, కంటి పరీక్షలు, ఎముకల సమస్యలపై వైద్య సలహాలు వంటి అనేక సేవలు అందించబడ్డాయి. శిబిరాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు శిబిరంలో వైద్యం కోసం తమకు ఇంకా స్కాన్లు, ఎక్స్‌రేలు, కంటి శస్త్రచికిత్సలు, ఎముకల సంబంధిత చికిత్సలు అవసరమని తెలియజేసిన వారికి, మా మాట ప్రకారం%ొ% మేము వ్యక్తిగతంగా చూసుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సు ద్వారా మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించడం జరిగింది. ఈ రోజు మల్లారెడ్డి హాస్పిటల్ నుండి ప్రత్యేక బస్సు వచ్చి రోగులను తీసుకెళ్లింది. అక్కడ వారు పూర్తి శరీర పరీక్షలు, కంటి శస్త్రచికిత్సలు, ఎంఆర్ఐ స్కాన్లు వంటి తదుపరి వైద్యపరీక్షలు చేయించుకోనున్నారు. జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ తరఫున, సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో పేద ప్రజలకు మద్దతుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగినందుకు గర్వంగా ఉంది. ఇకపై ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలనే ఆశయంతో ముందుకు సాగుతున్నాము.

## సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు బోట్ల సుమతి



తొలిఅడుగు, జనగామ, మే22 : వికలాంగులు పెళ్లి చేసుకుంటే లక్ష రూపాయలు ప్రోత్సహం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగుల ఆత్మబంధువు అని మరోసారి నిరూపించుకున్నారు గత ప్రభుత్వంలో వికలాంగులను సకలాంగులు పెళ్లి చేసుకుంటే ఒక్క రూపాయి కూడా రాకపోయే ఎన్నోన్నో ఉద్యమాలు చేశాము మన సీఎం రేవంత్ రెడ్డి మంచి మనసుతో మన వికలాంగుల బాధలను అర్థం చేసుకొని కళ్యాణ లక్ష్మి తో పాటు వివాహ ప్రోత్సాహం ఉండాలి అనిపించింది మన బాధలు అర్థం చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మహిళ శిశు సంక్షేమ శాఖసీతక్క వికలాంగుల చైర్మన్ వీరన్న మా తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బోట్ల సుమతి వికలాంగుల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాము.

## జనగామ లో ఆర్టీసీ బస్ పాసుల కోసం ప్రజల పడిగాపులు




తొలిఅడుగు, జనగామ, మే22 : జనగామ లో ఆర్టీసీ బస్ పాసుల కోసం ప్రజల పడిగాపులు సోమవారం, గురువారం మాత్రమే పాసులు ఇస్తామని ఆర్టీసీ సిబ్బంది పెట్టిన బోర్డు బోర్డు పై తెలిపిన రోజు కూడా కౌంటర్ తీయని పరిస్థితి గురువారం కూడా కౌంటర్ తెరవక పోవడం తో పాస్ కోసం దూరప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కౌంటర్ వద్ద పడిగాపులు ఆర్టీసీ సిబ్బంది కౌంటర్ తెరిచి పాసులు జారిచేయాలని ప్రయాణీకులు కోరారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి ఉత్సవాలు


తొలి అడుగు, చిన్న కోడూరు, మే 22 : చిన్నకోడూరు మండల కేంద్రంలో శేరిపల్లి హనుమాన్ దేవస్థానంలో ఘనంగా హోమం మాలవిరమణ కార్యక్రమాలు నిర్వహించారు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు హనుమంతునికి పూలుపండ్లతో అభిషేకాలు నిర్వహించారు జై శ్రీరామ్ జై హనుమాన్ అనే నినాదంతో ఆలయమంతా భక్తి శ్రద్ధతో మారిపోయింది అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు గ్రామ ప్రజలు చుట్టుపక్క గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.




# మణుగూరు సింగరేణి సెక్యూరిటీ ప్రైవేట్ జాబ్స్ అని డబ్బులు వసూలు కొలిక్కి రాని పంచాయితీ

- గతంలో పోలీస్ స్టేషన్ లో పిర్యాదులు - అయినా జరగని న్యాయం




తొలిఅడుగు, మణుగూరు, మే 22 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో మణుగూరు ఏరియా సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీలో జాబ్స్ ఇస్తామని అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. గతంలో అది బాగా ప్రచారం జరిగి వివిధ పత్రికలో కూడా రావడంతో అస్సలు నిజం పయటపడింది. చాలామంది దగ్గర నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు అయినది నిజం అని తేలింది. గతంలో కేసులు కూడా పెట్టగా మణుగూరు సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ కాంట్రాక్టర్ డబ్బులు తిరిగి ఇస్తానని పోలీస్ స్టేషన్లో ఒప్పుకోవడం జరిగింది. కానీ ఒక్కరిద్దరికే న్యాయం జరిగింది. ఇంకా చాలామందికి డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని. బాధితులు ఫోన్ చేసిన సమాధానం ఇవ్వడం లేదని, ఫోన్ ఎత్తడంలేదని బాధితులు వాపోతున్నారు. ఒక ప్రైవేట్ జాబ్ కు 1,00000 నుంచి 1,50,000 వరకు దండుకున్నారని తెలిసింది. కొంతమందిని పనిలోకి తీసుకున్నారని, కొంతమందికి పని లేదు డబ్బులు తిరిగి ఇవ్వలేదు అని అంటున్నారు. ఇందులో అధిక సంఖ్యలో ఆదివాసులు ఉండటం గమనార్హం. ఈ ఆదివాసులు గతంలో ఒకరికి ఒక్కరు తెలియక మోసపోయిన విషయం ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియక బాధపడారు. ఇప్పుడు చాలామంది ఉన్నారు అని తెలుసుకొని అన్ని ఆదివాసీ సంఘాలకు చెప్పడం జరిగింది. డబ్బులు తీసుకొని పనికల్పించినా, పనికల్పించకపోయినా ఆదివాసుల దగ్గర డబ్బులు తీసుకోవడం ఏంటని మన్యం ఏరియాలో ఇతర ప్రాంతం నుంచి వచ్చి ఈ వసూల్లా పర్వం ఏంటని ఆదివాసీ సంఘాలు మండిపడుతున్నాయి. ఈ విషయంలో మణుగూరు సింగరేణి జనరల్ మేనేజర్, మణుగూరు సెక్యూరిటీ ఆఫీసర్ చొరవ తీసుకొని ఆ ప్రైవేట్ కాంట్రాక్టర్ ను పిలిచి బాధితులకు న్యాయం చేయ్యాలని, చేయకపోతే అన్ని ఆదివాసీ సంఘాల మద్దతుతో మణుగూరు జనరల్ మేనేజర్ ఆఫీస్ ముట్టడికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తుంది.

# షాద్ నగర్ నూతన ఏసీపి బాధ్యతలు చేపట్టిన లక్ష్మి నారాయణను.

- మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు..
- ఏసీపి రంగ స్వామికి వీడ్కోలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




తొలి అడుగు, షాద్ నగర్, మే 22 : షాద్ నగర్ నూతన ఏసీపీ గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మి నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.. నియోజకవర్గ ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరారు. అలాగే రెండు సంవత్సరాలు సేవలు అందించిన ఏసీపీ రంగస్వామికి వీడ్కోలు పలికిన కాంగ్రెస్ నాయకులు.. ఈ కార్యక్రమంలో %ూాజూ% చైర్మెన్ దామోదర్ రెడ్డి,కాంగ్రెస్ యువ నాయకుడు కేకే కృష్ణ, తూంపల్లి రాంచెంద్రయ్య, కొందుర్గ్ ఎస్సి సెల్ అధ్యక్షులు బొరిగే నరేందర్, అడ్వకేట్ బసప్ప తదితరులు పాల్గొన్నారు...

# ఆళ్లపల్లి మండలం అనంతోగు గ్రామపంచాయితీ పరిధిలోని తిర్లాపురం గ్రామంలో పలు సమస్యలపై పినపాక ఎమ్మెల్యే పాయంకి వినతిపత్రం అందజేసిన తిర్లాపురం గ్రామ రైతులు

తొలిఅడుగు, మణుగూరు, మే 22 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి ఆళ్లపల్లి మండలం అనంతోగు గ్రామపంచాయతీ తిర్లాపురం గ్రామంలో రైతులు పడుతున్న పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తిర్లాపురం గ్రామంలో కిన్నెరసాని వాగు అవతల ఉన్న పొలాలలో సుమారు 20 మంది రైతులు సాగు అవసరాల కొరకు బోర్లును వేయించామని అయితే ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా లేక బోర్లు వినియోగించుకోలేకపోతున్నామని వేసవిలో నీటి లభ్యత తగ్గిపోవడంతో సాగు పూర్తిగా ఈ బోర్లపై ఆధారపడి ఉందని కావున ఆ ప్రాంతానికి 3ఫేస్ విద్యుత్ సరఫరా అందించగలరు అదేవిధంగా మక్కెల కట్టు మర్రే చెరువు కు మరియు చింతలకుంట చెరువు కీ పూడికలు తీపించి రెండు చెరువుల పూర్తి మ్యాన్ సర్వే సంబంధిత అధికారులతో చూపించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి ఆళ్లపల్లి మండలం తిర్లాపురం గ్రామ రైతులు వినతిపత్రం అందజేశారి.



# మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని బాపనకుంటలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం

తొలిఅడుగు, మణుగూరు, మే 22 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు కేంద్రం మున్సిపాలిటీ పరిధిలోని బాపనకుంట ఏరియాలో బాపనకుంట నుండి పీకే వన్ సెంటర్ వరకు సుమారు 55 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఆయన మాట్లాడుతూ సీసీ డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు 55 లక్షలు ఖర్చు చేసి సైడ్ డ్రైనేజి నిర్మాణం చేపట్టనున్నామని డ్రైనేజీ పనులను నాణ్యవంతంగా చేస్తు వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులకు ఆయన సూచించారు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య లోపానికి కారణమయ్యే డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల కోసం కృషి చేస్తున్నామని తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామని, ఇందిరమ్మ ఇల్లు ఇల్లు లేని పేద కుటుంబాలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు. ఈ యొక్కకార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ టీ ప్రసాద్,%ూాజు% సత్య, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి,టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు చైతన్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.







# అమృత్ మిత్ర పథకం బి ఏక్ పేడ్ మాకే బినామ్ కార్యక్రమాలలో భాగంగా విమెన్ ఫర్ ట్రీస్

తొలిఅడుగు, జనగామ, మే22 : భారత ప్రభుత్వం వారి ఆదేశములను పురస్కరించుకొని అమృత్ మిత్ర పథకం ఏక్ పేడ్ మాకే బినామ్ కార్యక్రమాలలో భాగంగా విమెన్ ఫర్ ట్రీస్ సందర్భంగా ఈ రోజు జనగామ మున్సిపాలిటి మరియు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు బతుకమ్మ కుంట సందర్శించి మొక్కలు నాటే కార్యక్రమం గురించి ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాములు, మహిళా సంఘల ప్రతినిధులతో మాట్లాడుతూ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని మహిళల ద్వారా మొక్కలు నాటుట మరియు సంరక్షణ అవశ్యకత గురించి వివరించారు. ప్రధానమంత్రి అమృత్ పథకం ద్వారా రానున్న రెండు సంవత్సరాలు మొక్కలను నాటి సంరక్షణ సంరక్షించే కార్యక్రమాన్ని పల్లవి స్వయం సహాయక సంఘానికి అప్పగించడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఇన్చార్జి టిఎంసి వాణిశ్రీ కమ్యూనిటీ ఆర్గనైజర్లు షాహిన్ సుల్తానా, తిరుమల జూనియర్ అసిస్టెంట్ రేణుక పల్లవి స్వయం సహాయక సంఘ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సందీప్ వంగా చేసింది ముమ్మాటికీ రైటే



తొలిఅడుగు, బాలీవుడ్ మార్కెట్ కోసమో లేదా తెలుగులో సరైన ఆప్షన్ లేకపోవడమో హిందీ హీరోయిన్లను తీసుకోవడం టాలీవుడ్ లో ఎప్పటి నుంచో జరుగుతున్నదే. ఇది తప్పేం కాదు. కాకపోతే వాళ్ళ గొంతెమ్మ కోరికలను నెరవేర్చుకుంటూ పోవడం వల్ల నిర్మాతల మీద విపరీతమైన భారం పడిన సందర్భాలు బోలెడున్నాయి. చాలా మటుకు అవి బయటికి రాలేదు. ఎందుకొచ్చిన తలనెప్పి లెమ్మని ఊరుకున్న ప్రొడ్యూసర్లే ఎక్కువ. కానీ సందీప్ రెడ్డి వంగా నేనా తరహా కాదని నిరూపిస్తున్నారు. ప్రభాస్ స్పిరిట్ నుంచి దీపికా పదుకునేని తప్పించారనే వార్త నిన్న రాత్రి నుంచి సోషల్ మీడియాని ఊపేస్తోంది. కారణాలు వింటే సందీపే రైటంటారు.ఇన్ సైడ్ రిపోర్ట్స్ ప్రకారం దీపికా పదుకునే స్పిరిట్ టీమ్ ముందు చాలా డిమాండ్స్ పెట్టిందట. రోజు ఆరుగంటలకు మించి పని చేయకపోవడం, వంద రోజుల్లోనే తన పార్ట్ మొత్తం పూర్తి చేయాలని చెప్పడం, ఒకవేళ అంతకన్నా ఎక్కువైతే భారీ మొత్తంలో పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేయడం, తనతో పాటు వ్యక్తిగత స్టాఫ్ కు ముంబై నుంచి షూటింగ్ జరుగుతున్న ప్రాంతాలకు సంబంధించిన విపరీతమైన ఖర్చులు వగైరా ఇలా పెద్ద లిస్టు పెట్టిందట. దీంతో ఇదంతా జరిగే పని కాదని భావించిన సందీప్ వంగా వెంటనే ఆమెతో కాంట్రాక్ట్ రద్దు చేసుకుని కొత్త ఆప్షన్ చూసే పనిలో పడ్డారని అంతర్గత సమాచారం. నిజానికి సందీప్ వంగా కొత్త మొహాలకు ప్రాధాన్యం ఇస్తాడు. అర్జున్ రెడ్డిలో చేసింది అదే. కానీ కబీర్ సింగ్, యానిమల్ హిందీ సినిమాలు కావడంతో ఇమేజ్ ఉన్న కియారా అద్వానీ, రష్మిక మందన్నను తీసుకున్నాడు. స్పిరిట్ కి సైతం అదే ఫాలో అవ్వాలని అనుకున్నారటా. తీరా చూస్తే దీపికా డిమాండ్లకు చిరాకొచ్చి మనసు మార్చుకున్నారని అంటున్నారు.

# ఇలాంటి సినిమాలు అవసరం



తొలిఅడుగు,: రాజేంద్ర ప్రసాద్, అర్చన కాంబినేషన్‌లో రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరో, హీరోయిన్లుగా పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్ పతాకం పై రూపేష్ నిర్మించిన చిత్రం 'షష్టిపూర్తి'. ఈ నెల 30న ఈ సినిమా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ అన్నీ కూడా ప్రేక్షకుల్లో అంచనాల్ని పెంచేశాయి.'మళ్లీ రావా', 'దేవదాస్', 'పరంపర' ప్రాజెక్ట్‌లతో తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న ఆకాంక్ష సింగ్ ఇందులో కథానాయికగా నటించారు. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె బుధవారం మీడియాతో ముచ్చటించారు.

దర్శకుడు ఈ కథ చెప్పినప్పుడు ఇప్పుడు ఇలాంటి కథలు అవసరం అనే ఫీలింగ్‌తో నటించటానికి అంగీకరించాను. ఈ సినిమాలో జానకి అనే పాత్రలో కనిపిస్తాను. ఓ గ్రామీణ అమ్మాయి పాత్ర నాది. టెంపుల్ ట్రెజరర్‌గా నటించాను. అచ్చమైన తెలుగమ్మాయిగా ఈ చిత్రంలో కనిపిస్తాను. అయితే ఇందులో నేను కేవలం రెగ్యులర్ హీరోయిన్ పాత్రలో కనిపించను. నా క్యారెక్టర్‌లో ఎన్నో షేడ్స్ ఉంటాయి. అవన్నీ నేను ఇప్పుడే చెప్పలేను. వాటిని మీరు సినిమాలోనే చూడాలి.ఈ చిత్రం అద్భుతంగా ఉంటుంది. టెక్నికల్‌గానూ హై స్టాండర్డ్స్‌లో ఉంటుంది. పాటలు, మ్యూజిక్ అందరినీ కదిలిస్తుంది. ప్రతీ పాటకు ఓ ఎమోషన్ ఉంటుంది. ఇళయరాజా పాటలు ఎప్పటికీ నిలిచిపోతాయి. 'షష్టి పూర్తి' అనేది కేవలం షష్టి పూర్తి గురించే ఉండదు. అన్ని రకాల అంశాలు ఉంటాయి.'బెంచ్ లైఫ్'లో నేను రాజేంద్ర ప్రసాద్‌తో నటించాను. మళ్లీ ఈ చిత్రంలో నటించాను. మా నిర్మాత రూపేష్ చాలా మంచి వ్యక్తి. సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉంది. నటుడిగానే కాకుండా నిర్మాతగానూ ఈ చిత్రానికి న్యాయం చేశారు. మా దర్శకుడు పవన్‌కు ఓ క్లారిటీ, విజన్ ఉంది.

# 'హరి హరమల్లు అందరినీ అలరిస్తుంది'



తొలిఅడుగు,'పవన్‌కళ్యాణ్‌బీ నిధి అగర్వాల్ జంటగా నటించిన చిత్రం 'హరి హర వీరమల్లు' నుంచి మూడో గీతం 'అసుర హననం' పాట బుధవారం విడుదలైంది. పాట ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో కీరవాణి మాట్లాడుతూ 'హరి హర వీరమల్లు' సినిమాతో నా ప్రయాణం ఐదేళ్ల క్రితం రాధాకృష్ణ ( క్రిష్)తో మొదలైంది, ఇప్పుడు జ్యోతికృష్ణతో పూర్తవుతుంది. నేను చాలా మంది దర్శకులను చూశాను. కానీ, తక్కువమందిలో ఉండే అరుదైన క్వాలిటీ జ్యోతిలో ఉంది. వేగంగా నిర్ణయం తీసు కుంటాడు, ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటాడు. ఎడిటింగ్, గ్రాఫిక్స్, మ్యూజిక్ అన్ని పనులు ఒక్కడే చూసుకుంటూ నిద్రాహారాలు మాని ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాడు. ఇండిస్ట్రీలో వివాద రహితుడిగా ఎ.ఎం. రత్నం గారికి పేరుంది. లిరిక్ రైటర్‌గా ఆయనకు నేను పెద్ద ఫ్యాన్‌ని. ఈ సినిమా రూపంలో ఎ.ఎం. రత్నం గారికి మరో భారీ విజయం సొంతం అవుతుందని విశ్వసిస్తున్నాను. నిర్మాత దయాకర్ నాకెంతో గౌరవం. ఈ సినిమాలో ఆయన పాత్ర ఎంతో ఉంది. రాంబాబు లాంటి మంచి గీత రచయితను నాకు జ్యోతికృష్ణ పరిచయం చేశారు. నిధి అగర్వాల్ తన పాత్రను చక్కగా పోషించింది. పవన్ కళ్యాణ్‌ని మీరంతా పవర్ స్టార్ అంటారు. నేను మూర్తీభవించిన ధర్మాగ్రహం అంటాను. ఆగ్రహం మనందరికీ వస్తుంది. కానీ సమాజం కోసం వచ్చేది ధర్మాగ్రహం. ఆయనకు మాత్రమే సరిపోయేలా 'హరి హర వీరమల్లు'ను తీర్చిదిద్దారు. జయాపజయాలతో సంబంధం లేకుండా దూసుకుపోయే కార్చిచ్చు పవన్ కళ్యాణ్. కార్చిచ్చు మీద ఎంత వాన పడినా అది ఆగదు.

# విజయ్ మూవీకి బజ్ లేదేంటి



తొలిఅడుగు, తెలుగులో ఉప్పెన, విడుదలతో మనకూ దగ్గరైన విజయ్ సేతుపతి కొత్త సినిమా ఏస్ ఎల్లుండి విడుదల కానుంది. కానీ కనీస స్థాయిలో బజ్ లేకపోవడం బయ్యర్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ఎందుకంటే మహారాజా లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వస్తున్న మూవీ అంటే ఎంత లేదన్నా ఓ మాదిరి అంచనాలుంటాయి. కానీ దానికి భిన్నంగా ఏస్ చాలా సైలెంట్ గా వస్తోంది. సప్తసాగరాలు దాటి సైడ్ ఏబి హీరోయిన్, జూనియర్ ఎన్టీఆర్ సరసన డ్రాగన్ చేస్తున్న రుక్మిణి వసంత్ హీరోయిన్ కావడం ఎలాంటి ప్లస్ కాలేకపోతోంది. ఆర్ముగ కుమార్ దర్శకత్వంలో ఆయనే స్వంతంగా భారీ బడ్జెట్ తో నిర్మించారు. ట్రైలర్ కంటెంట్ చూస్తే ఆసక్తికరంగానే అనిపించింది. బోల్ట్ కాశి అనే వ్యక్తి జీవితంలో చాలా పెద్ద గతం ఉంటుంది. అదేంటో తెలుసుకోవడానికి చుట్టుపక్కల వాళ్ళు ఎంత ప్రయత్నించినా సాధ్యపడదు. అయితే కాశి ఒక పెద్ద ప్లాన్ తో ఉంటాడు. దేశవిదేశాలు తిరిగి దాన్ని నెరవేర్చుకునే క్రమంలో జూదం ఆడే మాఫియా ప్రపంచంలో అడుగు పెడతాడు. ఈ పాయింట్ మీద ఏస్ నడుస్తుంది. బ్యాక్ డ్రాప్ సీరియస్ గా అనిపిస్తున్నా యోగిబాబుతో కావాల్సిన ఫన్ చేయించడంతో పాటు యాక్షన్, కమర్షియల్ ఎలిమెంట్స్ బాగానే జొప్పించినట్టు అనిపిస్తోంది. డియర్ కామ్రేడ్ ఫేమ్ జస్టిన్ ప్రభాకరన్ సంగీతం సమకూర్చారు. ఏస్ కు బాక్సాఫీస్ దగ్గర పోటీలేని వాతావరణం కలిసి వచ్చేలా ఉంది. కాకపోతే హైప్ ఇంత తక్కువగా ఉండటం వల్ల ఓపెనింగ్స్ తేవడం అనుమానంగానే ఉంది. మహారాజా లాగా యునానిమాస్ టాక్ వస్తే మెల్లగా పికప్ కావొచ్చు.

# అభిషేక్ పోరెల్ ఔటా..?



తొలిఅడుగు, ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా బుధవారం వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన కీలక మ్యాచ్‌లో ఓ వివాదాస్పద స్టంపింగ్ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ క్యాపిటల్స్ యువ బ్యాటర్ అభిషేక్ పోరెల్ స్టంపింగ్ నిర్ణయం, ముంబై ఇండియన్స్ 59 పరుగుల తేడాతో సాధించిన విజయాన్ని కూడా పక్కకు నెట్టింది. ఈ సంఘటన థర్డ్ అంపైర్ నిర్ణయాలు, డీఆర్ఎస్ విశ్వసనీయతపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది. ముంబై నిర్దేశించిన 181 పరుగుల లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో ఈ వివాదం చోటుచేసుకుంది. అప్పటికే ఢిల్లీ 27 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉంది. ఈ దశలో క్రీజులో ఉన్న అభిషేక్ పోరెల్‌ను ముంబై ఆఫ్‌స్పిన్నర్ విల్ జాక్స్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ ర్యాన్ రికెల్టన్ స్టంప్ చేశాడు. బంతి షార్ప్‌గా టర్న్ అవ్వడంతో పోరెల్ క్రీజు వదిలి ముందుకు రాగా, రికెల్టన్ మెరుపు వేగంతో బెయిల్స్ ఎగరగొట్టాడు. ఫీల్డ్ అంపైర్ నిర్ణయాన్ని థర్డ్ అంపైర్‌కు నివేదించగా, సుదీర్ఘ పరిశీలన తర్వాత పోరెల్‌ను ఔట్‌గా ప్రకటించారు. అయితే, రిప్లేలు చూసిన అభిమానులు, విశ్లేషకులు థర్డ్ అంపైర్ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని యాంగిల్స్‌లో పోరెల్ పాదం బెయిల్స్ ఎగిరే సమయానికి గాల్లో ఉన్నట్లు కనిపించినా, మరికొన్ని కోణాల్లో అతని పాదం క్రీజు లోపల నేలకు ఆనినట్లు స్పష్టంగా కనిపించింది. ఇలాంటి క్లిష్టమైన సమయాల్లో సాధారణంగా 'బెనిఫిట్ ఆఫ్ డౌట్' బ్యాట్స్‌మన్‌కే దక్కుతుంది. కానీ, థర్డ్ అంపైర్ బ్యాట్స్‌మన్‌కు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం వివాదానికి దారితీసింది. ఈ వివాదాస్పద వికెట్ మ్యాచ్‌పై తీవ్ర ప్రభావం చూపింది. పోరెల్ (6 పరుగులు) ఔటైన తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ కోలుకోలేకపోయింది. ముంబై బౌలర్లు మిచెల్ సాంట్నర్ (3/11), జస్ప్రీత్ బుమ్రా (3/12) విజృంభించడంతో ఢిల్లీ 18.2 ఓవర్లలో 121 పరుగులకే కుప్పకూలింది. ఈ విజయంతో ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించగా, ఢిల్లీ క్యాపిటల్స్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే, మ్యాచ్ ఫలితం కంటే అభిషేక్ పోరెల్ వివాదాస్పద స్టంపింగే ఎక్కువగా చర్చనీయాంశమైంది. ఐపీఎల్ వంటి మెగా టోర్నీలలో, అందులోనూ ప్లేఆఫ్స్ రేసును నిర్దేశించే కీలక మ్యాచ్‌లలో ఇలాంటి వివాదాస్పద నిర్ణయాలు రావడం ఆందోళన కలిగిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. థర్డ్ అంపైర్ల నిర్ణయాల్లో మరింత స్పష్టత, కచ్చితత్వం ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సంఘటన ఐపీఎల్‌లో అంపైరింగ్ ప్రమాణాలపై మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది.

# చెత్త రికార్డులో నంబర్ వన్ టీంగా ఢిల్లీ..?



తొలిఅడుగు, అక్షర్ పటేల్ నాయకత్వంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఐపీఎల్ 2025 ప్రయాణం ఒక రోలర్ కోస్టర్ రైడ్‌ను తలపించింది. అద్భుతమైన ఆరంభం, ఆకాశాన్నంటిన అంచనాలు, ఆపై అనూహ్యమైన పతనం, చివరకు ఒక చేదు రికార్డుతో నిష్క్రమణ. దీంతో ఐపీఎల్ హిస్టరీలోనే చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఒక మరపురానిది. అదే సమయంలో ఒక చేదు జ్ఞాపకాన్ని కూడా మిగిల్చింది. కొత్త కెప్టెన్ అక్షర్ పటేల్ నాయకత్వంలో టోర్నమెంట్‌ను అద్భుతంగా ఆరంభించిన ఢిల్లీ.. తొలి నాలుగు మ్యాచ్‌ల్లోనూ వరుస విజయాలు సాధించి చరిత్ర సృష్టించింది. ఈ ఘనమైన ఆరంభంతో జట్టు అభిమానుల్లో టైటిల్ ఆశలు చిగురించాయి. కానీ, ఆ తర్వాత కథ అడ్డం తిరిగింది. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం, ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించింది. ఈ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అక్షర్ జట్టును ముందుండి నడిపించాడు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించిన ఢిల్లీ క్యాపిటల్స్, ఆడిన మొదటి నాలుగు మ్యాచ్‌లలోనూ ప్రత్యర్థులను చిత్తు చేసి, పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. అక్షర్ పటేల్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి నాలుగు గేమ్స్‌లోనే జట్టును విజయపథంలో నడిపించడం విశేషం. ఈ విజయ పరంపరతో ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. జట్టు కచ్చితంగా ప్లేఆఫ్స్‌కు చేరుతుందని ధీమా వ్యక్తం చేశారు. వరుసగా నాలుగు విజయాలతో ఢిల్లీ క్యాపిటల్స్ ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. లీగ్ దశలో సగం మ్యాచ్‌లు ముగిసేసరికి (8 మ్యాచ్‌ల్లో 6 విజయాలు) పటిష్టమైన స్థితిలో ఉన్న జట్టు, ప్లేఆఫ్ బెర్తును సునాయాసంగా ఖాయం చేసుకుంటుందని అందరూ భావించారు. అయితే, ఐపీఎల్ అనూహ్య పరిణామాలకు మారుపేరని మరోసారి రుజువైంది. ఆ తర్వాత జరిగిన మ్యాచ్‌లలో ఢిల్లీ క్యాపిటల్స్ అనూహ్యంగా తడబడింది. కీలక సమయాల్లో ఒత్తిడిని జయించలేక, వరుస ఓటములను చవిచూసింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమన్వయ లోపం కొట్టొచ్చినట్టు కనిపించింది. కీలక ఆటగాళ్లు ఫామ్ కోల్పోవడం, కొన్ని మ్యాచ్‌లలో అక్షర్ పటేల్ అనారోగ్యంతో అందుబాటులో లేకపోవడం (ఓ మ్యాచ్‌కు ఫాఫ్ డు ప్లెసిస్ తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు) కూడా జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపింది. అద్భుతమైన ఆరంభం లభించినప్పటికీ, ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన కీలకమైన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఓటమిపాలు కావడంతో, ఢిల్లీ ప్రస్థానం లీగ్ దశతోనే ముగిసింది. దీంతో, ఐపీఎల్ చరిత్రలోనే ఒక చెత్త రికార్డును ఢిల్లీ క్యాపిటల్స్ తన పేరిట లిఖించుకుంది. ఐపీఎల్ చరిత్రలో తమ తొలి నాలుగు మ్యాచ్‌లు గెలిచి, ఆ తర్వాత ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించని మొట్టమొదటి జట్టుగా ఢిల్లీ క్యాపిటల్స్ నిలిచింది. గతంలో ఆరు జట్లు (చెన్నై సూపర్ కింగ్స్ - 2008, డెక్కన్ ఛార్జర్స్ - 2009, కింగ్స్ ఎలెవన్ పంజాబ్ - 2014, రాజస్థాన్ రాయల్స్ - 2015, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు - 2021, రాజస్థాన్ రాయల్స్ - 2024) తమ తొలి నాలుగు మ్యాచ్‌లు గెలిచినప్పటికీ, ప్లేఆఫ్స్‌కు చేరుకున్నారు లేదా అంతకంటే మెరుగైన ప్రదర్శన చేశారు. కానీ, ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రం ఈ అద్వితీయమైన ఆరంభాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. అక్షర్ పటేల్ నాయకత్వంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఐపీఎల్ 2025 ప్రయాణం ఒక రోలర్ కోస్టర్ రైడ్‌ను తలపించింది. అద్భుతమైన ఆరంభం, ఆకాశాన్నంటిన అంచనాలు, ఆపై అనూహ్యమైన పతనం, చివరకు ఒక చేదు రికార్డుతో నిష్క్రమణ. ఐపీఎల్‌లో ఏ జట్టుకైనా నిలకడ ఎంత కీలకమో ఈ పరిణామం మరోసారి స్పష్టం చేసింది. ఈ సీజన్ ఫలితాలు ఢిల్లీ జట్టుకు, అక్షర్ పటేల్ కెప్టెన్సీకి ఒక గుణపాఠంగా నిలుస్తాయని చెప్పడంలో సందేహం లేదు.

# ఐపీఎల్ హిస్టరీలో మాన్‌స్టర్ రికార్డు..



తొలిఅడుగు, వైభవ్ సూర్యవంశీ ఈ ఆటగాడు వయసులో చిన్నవాడే, కానీ తన ఆటతో దిగ్గజాలను కూడా విస్మయానికి గురి చేస్తున్నాడు. దానికి రుజువుగా సిక్సర్ల వర్షం కురిపించి ఐపీఎల్ రికార్డును సమం చేసిన ఆ 122 బంతులే అనడంలో ఎలాంటి సందేహం లేదు. వైభవ్ సూర్యవంశీ ఏ 122 బంతులు ఆడాడు, ఏ రికార్డు సృష్టించాడు అని మీరు ఆలోచిస్తున్నారా? అక్కడికే వస్తున్నాం. ఈ ఘనతను ఐపీఎల్‌లో చేసిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ 2025 (ఇప్పుడు 2025) లో రాజస్థాన్ రాయల్స్ ప్రయాణం ముగిసింది. ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ 122 బంతులను ఎదుర్కొని 252 పరుగులు చేశాడు. ఈ పరుగుల సమయంలో వైభవ్ సూర్యవంశీ 206.55 స్ట్రైక్ రేట్‌తో కొట్టిన సిక్సర్ల సంఖ్య అతని పేరును రికార్డు పుస్తకాలలో నమోదు చేసింది. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2025లో 122 బంతుల్లో 24 సిక్సర్లు కొట్టాడు. 20 ఏళ్లకు ముందు ఐపీఎల్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డును సమం చేశాడు. రిషబ్ పంత్ కూడా 20 ఏళ్లకు ముందు అదే సంఖ్యలో సిక్సర్లు కొట్టాడు. అయితే, ఐపీఎల్ 2025లో వైభవ్ సూర్యవంశీ కేవలం 122 బంతుల్లో సాధించిన దానికంటే, ఐపీఎల్ 2017లో పంత్ 99 బంతులు ఎక్కువగా ఆడాడు. అతను 221 బంతులు ఎదుర్కొన్నాడు. వైభవ్ సూర్యవంశీకి కేవలం 14 ఏళ్లు. అంటే అతనికి 20 ఏళ్లు నిండడానికి ఇంకా 6 సంవత్సరాలు ఉన్నాయి. అంటే, అంతకు ముందు అతను ఐపీఎల్ ఆడటానికి 5 సీజన్లు ఉంటాయి. ఇప్పుడు, అతను ఐపీఎల్ 2025లో కేవలం 7 మ్యాచ్‌లు ఆడి 24 సిక్సర్లు కొడితే, తదుపరి ఐపీఎల్ సీజన్లలో అతను పూర్తి మ్యాచ్‌లు ఆడతానుకుంటే, ఎన్ని సిక్సర్లు బాదుతాడో ఊహించలేం. ఈ విధంగా, అతను ఆడే 5 సీజన్లలో ఒకదానిలో, 20 ఏళ్లు నిండకముందే, అతను ఖచ్చితంగా పరుగుల వర్షం కురిపిస్తాడనే సందేహం లేదు. దీంతో అద్భుతమైన రికార్డు సృష్టించే ఛాన్స్ ఉంది. ఇది బహుశా ఐపీఎల్‌లో ఎప్పటికీ బద్దలు కొట్టబడని రికార్డు అవుతుంది.

# ఆ ఇద్దరు రాజస్తాన్‌కు దండగే..?



తొలిఅడుగు, ఐపీఎల్ 2025 సీజన్‌లో ఎన్నో అంచనాలతో అడుగుపెట్టిన రాజస్థాన్ రాయల్స్.. ఇటు అభిమానులను, అటు ఫ్రాంఛైజీకి తీవ్ర నిరాశను మిగిల్చింది. ముఖ్యంగా కీలక ఆటగాళ్ల పేలవ ప్రదర్శన కారణంగా పాయింట్ల పట్టికలో 9వ స్థానంతో సర్దిపెట్టుకుంది. ఐపీఎల్ 2025 సీజన్ రాజస్థాన్ రాయల్స్ జట్టుకు, అభిమానులకు తీవ్ర నిరాశను మిగిల్చింది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన జట్టు, కీలక ఆటగాళ్ల పేలవ ప్రదర్శన కారణంగా పాయింట్ల పట్టికలో 9వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా, జట్టు యాజమాన్యం ఎంతో నమ్మకం ఉంచి, రూ. 22.5 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించి రిటైన్ చేసుకున్న కెప్టెన్ సంజూ శాంసన్, విధ్వంసకర బ్యాటర్ షిమ్రాన్ హెట్‌మెయర్‌లు తమ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయారు. ఈ ఇద్దరు కలిసి సీజన్ మొత్తంలో కేవలం 641 పరుగులు మాత్రమే చేయడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంత భారీ మొత్తం వెచ్చించి వారిని అట్టిపెట్టుకోవడం సరైన నిర్ణయమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు, రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం సంజూ శాంసన్‌ను రూ. 14 కోట్లకు, షిమ్రాన్ హెట్‌మెయర్‌ను రూ. 8.5 కోట్లకు రిటైన్ చేసుకుంది. గత సీజన్లలో వీరి ప్రదర్శన, జట్టులో వారికున్న ప్రాముఖ్యత దృష్ట్యా ఈ నిర్ణయం సరైనదేనని అప్పట్లో చాలామంది భావించారు. సంజూ కెప్టెన్‌గా జట్టును ముందుండి నడిపించడంతో పాటు, కీలక సమయాల్లో బ్యాటింగ్‌లోనూ రాణించగలడని భావించారు. అలాగే, హెట్‌మెయర్ తనదైన రోజున ఎలాంటి బౌలింగ్‌నైనా చిత్తు చేయగల ఫినిషర్ అని నిరూపించుకుంటాడని భావించారు. సంజూ శాంసన్: 14 మ్యాచ్‌లలో కేవలం 402 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కెప్టెన్‌గా జట్టును సమర్థవంతంగా నడిపించడంలోనూ విఫలమయ్యాడు. అతని బ్యాటింగ్ సగటు, స్ట్రైక్ రేట్ కూడా గతంతో పోలిస్తే తగ్గాయి. ప్రతి పరుగుకు రాయల్స్ యాజమాన్యం సుమారు రూ. 3.48 లక్షలు ఖర్చు చేసినట్లయింది.